## క్లుప్తంగా

### భట్టి పరామర్శ


పరామర్శిస్తున్న భట్టి విక్రమార్క

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంభం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంగళవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న భట్టివిక్రమార్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కన్నెబోయిన గోపీ, బందెల నాగార్జున్, కొప్పుల గోవిందరావు, ఆలస్యం బస్వయ్య, బొర్రా ప్రసాద్‌రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని టౌన్-1 ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతుల్లో భాగంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాజశేఖర్‌నగర్, లాలాసుందరయ్యనగర్, వాణి వివేకనంద పాఠశాల ప్రాంతాల్లో ఉదయం 9 నుండి మధ్నాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు.

### ఆలయాల్లో అన్నదానాలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి ఆలయం, అయ్యగారిపేట భక్తాంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృపావతి నాగరాజు, లక్ష్మి, తిరుపతమ్మ, బాలసుబ్రమణ్యం, నాగమణి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కాలినేని కాంతారావు, మల్లూరు అంకమరాజు, రవీందర్‌రెడ్డి, కేశవరెడ్డి, వెంకటేశ్వరరావు, చెన్నయ్య పాల్గొన్నారు.

### పశు వైద్యశిబిరం

తల్లాడ: మండలంలోని పినపాకలో మంగళవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగాణాభివృద్ధి శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 25 పశువులకు గర్భకోశ చికిత్స అందించారు. తల్లాడ మండల పశువైద్యాధికారి నిస్సీ జాయిస్ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె.కిషోర్, గోపాలమిత్రల సూపర్‌వైజర్ నాగభూషణం, గోపాల మిత్రలు వి.సత్యనారాయణ, రమేష్, లక్ష్మణ్‌రావు, టి.నాగరాజు, చొక్కారావు, ఏడుకొండలు ఉన్నారు.

### ఓజోన్ పొరను కాపాడుకోవాలి..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో మంగళవారం రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యాన ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి మాట్లాడుతూ.. ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి వై.మహేష్, ఎం.బాలకృష్ణ, రవిశంకర్, పీర్‌సాహెబ్, పూర్ణచంద్రరావు, రవికుమార్ పాల్గొన్నారు.

### బీజేపీ తీరు సరికాదు

బోనకల్: దేశంలోని న్యాయస్థానాలను కూడా బీజేపీ కలుషితం చేస్తూ ప్రజలకు న్యాయస్థానాలపై నమ్మకం లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు విక్రం విమర్శించారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పార్టీ శాఖ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, గుగులోతు పంతు, కొంగర గోపి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఆస్పత్రి ఎదుట ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

కల్లూరు: పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని స్థానిక ప్రభుత్వాస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్లు, పేషెంట్ సెక్యూరిటీ గార్డులు మంగళవారం ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. మూడు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. 18న ఆర్డీఓ కార్యాలయం ఎదుట, 19న హైదరాబాద్‌లోని కమిషనరేట్ వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది సత్యవతి, నాగమణి, సరోజిని, ప్రమెద్, కృష్ణ, రమాదేవి, మేరి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించగా మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీలు వేర్వేరు పేర్లతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులకు నివాళులర్పించారు. పలుచోట్ల స్వచ్ఛతాహీ ప్రతిజ్ఞ చేశారు. – సాక్షి నెట్‌వర్క్


వైరా: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, పక్కన మున్సిపల్ చైర్మన్ జైపాల్ తదితరులు


సత్తుపల్లి: మున్సిపాలిటీలో స్వచ్ఛతాహీ ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు


కల్లూరు: ఆర్డీఓ కార్యాలయంలో ..


ఎర్రుపాలెంలో..


మధిర: తహసీల్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రాంబాబు


సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళి..


వేంసూరులో..


తల్లాడలో..


వైరారూరల్: భూసలపాడు సొసైటీలో..


కారేపల్లి: సొసైటీ కార్యాలయంలో..


చింతకాని: తహసీల్‌లో..


తల్లాడ: బీజేపీ ఆధ్వర్యంలో..


బోనకల్‌లో..


ఏన్కూరులో..


కొణిజర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో..


ముదిగొండ: పోలీస్ స్టేషన్‌లో..

### రుణమాఫీకి నిర్ధారణ సభలు

మధిర: ఈనెల 18 నుంచి మండలంలో రేషన్‌కార్డు లేని వారు రూ.2 లక్షల రుణమాఫీ అర్హత కలిగిన వారి కుటుంబ నిర్ధారణకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీ డీఎస్‌కె.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

#### రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏవో రాధ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో మంగళవారం రుణమాఫీ కాని రైతుల నుంచి మండల వ్యవసాయాధికారి ఎం.రాధ దరఖాస్తులు స్వీకరించారు. పలువురు రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను నేరుగా ఏవో ఆన్‌లైన్ చేశారు. రేషన్‌కార్డులు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియ నిర్వహించారు. ఏఈఓలు బాలకృష్ణ, కృష్ణకుమారి ఉన్నారు.

### రూ.60 వేలు పలికిన గణపతి లడ్డూ

వేంసూరు: మండలపరిధిలోని పల్లెవాడలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పూజలందుకున్న లడ్డూ రూ.60 వేలు వేలం పలికింది. గ్రామానికి చెందిన భానుప్రకాష్ లడ్డూను సొంతం చేసుకున్నారు.

### వరద బాధితులకు చేయూత


సామగ్రి అందజేస్తున్న కొండయ్య

మధిర: మధిరలోని టీవీఎం వాకర్స్ క్లబ్ తరపున వరద బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దొడ్డా శ్రీనివాసరావు, దారా నాగభూషణం, మక్కెన నాగేశ్వరరావు, పుల్లఖండం చంద్రశేఖర్ తదితరులు లంకా కొండయ్యకు వంట సామాగ్రి, దుస్తులు అందించగా ఆయన మంగళవారం ఎంపీడీఓ వెంకటేశ్వర్లుకు అందజేశారు.

## సరళ భాషలో వేమన పద్యాలు నేర్పండి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ తదితరులు

సత్తుపల్లిరూరల్: పిల్లలకు సరళ భాషలో వేమన పద్యాలు నేర్పించాలని, అప్పుడు సులభంగా నేర్చుకోవటానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆశా సంస్థ ప్రచురించిన వేమన శతక పద్య పుస్తకాలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్, ఎమ్మెల్యే రాగమయి ఆవిష్కరించారు. తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేస్తున్న సృజనస హితీ సమాఖ్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.రామకృష్ణ, బి.మధుసూదన్ రాజు, ఆర్.శ్రీనివాసరావు, ఉడతనేని అప్పారావు, తోట సుజలరాణి, గాదె చెన్నారావు, కమల్‌పాషా, పింగళి సామేలు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండల పరిధిలోని గంగదేవిపాడులో ఏర్పాటుచేసిన గణేష్ మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

## విస్తృతంగా సభ్యత్వ నమోదు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని పార్టీ నాయకులు తాండ్ర వినోదరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో నియోజకవర్గ బీజేపీ కార్యాలయాన్ని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ భాస్కర్ల వీరంరాజు, నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, శ్రీనివాసరావు, నాగస్వామి, ప్రసాద్, మధు, రాంబాబు, నర్సింహారావు, చంద్రమోహన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.

చింతకాని: ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కొండా గోపి, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు చింతల తాతారావు, దళిత మోర్చా మండలాధ్యక్షుడు చిర్ర నాగరాజు, నాయకులు నాయుడు నాగేశ్వరరావు, బల్లి పిచ్చారావు, బక్క సత్యమూర్తి, సత్తెనపల్లి గోపి, హరి, హేమంత్, గిరి, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

### సైకిళ్లు పంపిణీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మధిరరూరల్: మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం వారి సహకారంతో ఏడుగురు విద్యార్థులకు, పుట్లూరి నాగభూషణ్ రెడ్డి, నాగార్జునరెడ్డి, నందిని సహకారంతో మరో ఇరువురికి మంగళవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు బండి నాగేశ్వరరావు, అల్లీనగరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావును సన్మానించారు. హెచ్ఎం తోట నరసింహారావు, ఏఏపీసీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరాచారి, కోటేశ్వరరావు, కిషోర్, జ్యోతిర్మయి, శ్రీదేవి, కృష్ణమూర్తి, రామచంద్రరావు పాల్గొన్నారు.

### గ్రామాల్లో 'స్వచ్ఛత హీ సేవా'

బోనకల్: ప్రజాపాలనలో భాగంగా మంగళవారం స్వచ్ఛతా హీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు, పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఎంపీడీఓ శాస్త్రీ మాట్లాడుతూ... వచ్చే నెల 2 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీఓ కృష్ణకుమారి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలపరిధిలోని ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి అన్నారు.

### పరిహారం అందించాలి

ఎర్రుపాలెం: మండలంలోని చొప్పకట్లపాలెం, కొత్తపాలెం తదితర గ్రామాల్లో పలువురు వరద బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్‌మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అభిరామ్‌కు వినతిపత్రం అందచేశారు. రత్నాకర్, సగ్గుర్తి శ్యాంప్రసాద్, సుధీర్, రమేష్, సత్యం, వడ్లకుంట సామేలు, బాబురావు తదితరులున్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి

ఎర్రుపాలెం: సీపీఎం బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అన్నారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు కొండెపాటి శివయ్య, నక్క పుల్లారావు, కోటేరు సుబ్బారెడ్డి, దూదిగం బసవయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, శ్యామలరావు, పిచ్చమ్మ, భద్రమ్మ, అమరయ్య, గురవయ్య, తరుణ్, సత్యనారాయణ, సుబ్బారావు, నరేంద్ర, తిరుపతిరావు, షేక్ సలీం, రమ్య, తదితరులున్నారు.

## ఎండుతున్న పంటలను కాపాడాలి..


పంటలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కల్లూరురూరల్: నాగార్జున సాగర్‌లో కాల్వల మరమ్మతుల్లో జాప్యం జరిగి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, యుద్ధ ప్రాతిపాదికన కాలువ గండ్లు పూడ్చి జలాలు విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో నీరులేక ఎండిపోతున్న పంటపొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటచిరు పొట్ట దశకు చేరి సాగునీరు లేక ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయన్నారు. ఎడమ కాల్వకు ఐదుచోట్ల గండ్లుపడితే 15 రోజులు గడుస్తున్నా ఇంత వరకు గండ్లు పూడ్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల పరిస్థితి అర్థ చేసుకుని మళ్లీ గత సంవత్సరం పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గోదావరి జిలాలు వచ్చే పరిస్థితి లేదు కాబట్టి సాగర్ జలాలు అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణర్జున్‌రావు, దోమతోటి పుల్లయ్య, తెగుళ్ల బాబు, మోహన్‌రావు పాల్గొన్నారు.

### అమరుల త్యాగాలు ఆదర్శం


కొణిజర్ల: మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరారూరల్/ ఏన్కూరు/ కొణిజర్ల: అమరుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను వైరా, ఏన్కూరు, కొణిజర్ల మండలాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. వైరా మండలంలోని ఖానాపురంలో గాలి నర్సింహారావు, తోట నాగేశ్వరరావు, సుధాకర్, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, యనమద్ది రామకృష్ణ, తోట రాజ్యాలు, సైదులు, ఏన్కూరు మండలం మేడేపల్లిలో సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వరరావు, లక్ష్మ, చిన్నజోగయ్య, పిచ్చయ్య, కొణిజర్లలో నాయకులు కొప్పుల కృష్ణయ్య, తాళ్లపల్లి కృష్ణ, మేరుగు రమణ, చెరుకుమల్లి కుటుంబరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కృష్ణార్జునరావు, ప్రసాద్, గోపయ్య, వీరభద్రం, పద్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు


వైరా: వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో పూజలు

వైరా: విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం వైరాలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షల నరసింహచారి దంపతులు విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. సంఘం బాధ్యులు బాణాల శంకరచారి, దంతోజు వెంకటచారి, రంగు రూపాచారి, రంగు శ్రీనివాసచారి, దోనోజు సుబ్బాచారి, రమణాచారి, అప్పారావు, అర్చకులు రంగు పాపాచార్యులు ఉన్నారు.

బోనకల్: తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా విశ్వకర్మ జెండా, ఫొటోతో భారీ ఊరేగింపు మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ భగవాన్‌కి పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రావుట్ల సత్యనారాయణ, వెంకటాచారి, వజ్రాల సత్యనారాయణ, శ్రీనివాసచారి, అప్పాచారి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

కొణిజర్ల: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు వేద పండితులు సత్తెనపల్లి కృష్ణమాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు నెమలికొండ రామకృష్ణాచారి ఆవిష్కరించారు. సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, సంఘం నాయకులు ఎస్.దామోదరాచారి, ఎస్.విష్ణుమాచారి, శ్రీనివాసచారి, వెంకటరత్నాచారి, వీరాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండల పరిధిలోని మండాలపాడులో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. యడ్లబంజర్ శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయం ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండావిష్కరణ నిర్వహించారు.


పెనుబల్లిలో..


బోనకల్‌లో..

## గణేష్ శోభాయాత్ర

ముదిగొండ: ముదిగొండతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వినాయక నిమజ్జన కార్యక్రమాల సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని దాదాపు 45 విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి.

తల్లాడ: మండలకేంద్రంలో వైఆర్‌బీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. అనంతరం గణనాథుడిని మేళా తాళాలు, కోలాటాలు, డప్పు నృత్యాల మధ్య ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

అన్నదానం

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండకొడిమ వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట నిర్వహించగా దొంతెబోయిన అనిల్ వేలం పాటలో పాల్గొని రూ.15,116 వేలకు లడ్డూను దక్కించుకున్నాడు.

కల్లూరురూరల్: మండలంలోని కప్పలబంధంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ఎస్‌కె.షాకీర్ ప్రారంభించారు.


ముదిగొండలో ఊరేగింపు..


తల్లాడలో..


కల్లూరురూరల్: కప్పలబంధంలో అన్నదానం..


వైరారూరల్: సిరిపురంలో..